


సోమవారం 15 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

# మన అత్యాశనే ఆసరాగా సైబర్ నేరగాళ్ల మోసాలు



వివిధ రకాల సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉం డాలి

సైబర్ మోసాలకు గురైతే వెంట నే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పి ర్యాదు చేయండి

ఈవారం 20 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ

# మొన్న పత్తి విత్తనాలు, నేడు యూరియా కొరత

యూరియా కొరత పై బిఆర్ ఎస్ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు యూ రియా సకాలంలో అందించాల ని, సరిపడా యూరియా అం దు బాటులో ఉంచాలని డి మాండ్ చేస్తూ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇచ్చోడ లో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ  పార్టీ మండల కన్వీనర్ క్రిష్ణరెడ్డి మా ట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత తీవ్రంగా ఉందని, రైతులు ఇ బ్బంది పడుతున్నా ఈ కాంగ్రె స్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్లుగా  ఉందని విమర్శించారు.



# ఇళ్ల లబ్ధిదారులకు ముప్పుతిప్పలు



**మహబూబ్‌నగర్**

పదేళ్ల క్రితం ఎటు చూసినా ఎండిన పంటలు.. బీళ్లుగా మారిన భూములు. ఫలితంగా ఉపాధి కోసం కుటుంబాలతో సహా తట్ట, బుట్ట, పార పట్టుకుని ముంబై, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు బస్సుల్లో కిక్కిరిసి వెళ్తున్న హృదయ విదారక దృశ్యాలు ఇప్పటికీ కళ్ల ముందు కదలాడుతుంటాయి. అలా వలసలకు కేరాఫ్‌గా నిలిచిన పాలమూరు జిల్లా హరితవనంగా మారింది. సాగునీరు లేక నెర్రెలు బారిన వ్యవసాయ భూముల్లో సిరుల పంట పండుతోంది. ఏటేటా సాగు గణనీయంగా పెరుగుతుండగా.. భూమికి పచ్చని రంగు వేసినట్లు కొత్త శోభను సంతరించుకుంది.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో వానాకాలం సాగుకు సంబంధించి మొత్తంగా అన్ని పంటలు కలిపి 18 లక్షల ఎకరాలకు పైగా సాగయ్యాయి. మూడేళ్లుగా కొంత అటు ఇటుగా స్వల్పంగా లెక్కలు మారుతూ వస్తున్నాయి. 2023లో 18,24,268 ఎకరాలు కాగా.. 2024లో 18,11,953 ఎకరాల్లో పంటలు సాగైనట్లు అధికారిక రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సాగు స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 18,07,052 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. అదును దాటే సమయానికి అంటే వారం రోజుల్లో ఉమ్మడి జిల్లాలో మరో 50 వేల ఎకరాల్లో వరి నాట్లు పడే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో రైతులు ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న సాగుచేస్తున్నారు. ఏటేటా వీటి సాగు గణనీయంగా పెరుగుతూ వస్తోంది. వరి 2023 ఖరీఫ్ సీజన్‌లో 7,76,311 ఎకరాలు, గతేడాదిలో 8,09,784 ఎకరాల్లో సాగు కాగా.. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 7,90,515 ఎకరాల్లో సాగైంది. మరో 50 వేల ఎకరాల్లో వరి సాగు కానుండగా.. 8.40 లక్షల ఎకరాలకు చేరుకోనుంది. ఉమ్మడి పాలమూరులో 2023లో 6,67,824 ఎకరాల్లో, 2024లో 6,04,004 ఎకరాల్లో పత్తి సాగు కాగా.. ఈ ఏడాది 7,05,739 ఎకరాల్లో రైతులు తెల్లబంగారం పంట వేశారు. గతేడాదితో పోలిస్తే 1,01,735 ఎకరాల్లో పత్తి సాగు పెరిగినట్లు తెలుస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2023 వానాకాలంలో 1,00,816 ఎకరాల్లో, 2024లో 85,476 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. ఈ ఏడాది ఇదే సీజన్‌లో 1,09,708 ఎకరాల్లో మొక్కజొన్న సాగైంది. గతేడాదితో పోలిస్తే 24,232 ఎకరాల్లో మొక్కజొన్న సాగు పెరిగినట్లు స్పష్టమవుతోంది. గతేడాదితో పోలిస్తే నాగర్‌కర్నూల్ జిల్లాలో 28,634 ఎకరాల్లో పంటల సాగు పెరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 2,693 ఎకరాల్లో, నారాయణపేట జిల్లాలో 10,256 ఎకరాల్లో అధికంగా పంటలు సాగయ్యాయి.

# సిర్పూర్(టి)కు చెందిన మాస్టర్ ఆఫ్ హిందీ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ కు

కీర్తి కిరటాలు అంతర్జా తీయ హిందీ ఉత్తమ పురస్కార ప్రధానోత్సవ ఉపాధ్యాయ అవార్డు

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి న్యూస్** ప్రతినిధి కబీర్ అహ్మద్:బిబి కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల జక్కాపూర్ గ్రామానికి చెం దిన చందేకర్ రాజేంద్ర ప్రసాద్ గత 25సంవత్స రాల నుండి పెద్దపల్లి జిల్లాలోని బసంత్ నగర్ లో ప్లాంట్ లో ఉన్న మిషన్ సెకండరీ స్కూల్ ఎయిడెడ్ స్కూల్లో హిందీ ఉపాధ్యా యులుగా విద్యా బోధన చేస్తూ విధులు నిర్వహిస్తు న్నారు.వారి ఉత్తమ సేవల ను గుర్తించిన సినీనటి తెలుగు కీర్తి కిరీటాలు అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి హిందీ పండిత్ చంద్ర రాజేంద్రప్రసాద్ ఎంపిక య్యారు. హైదారాబాద్ లోని హిమాయత్ నగర్ లో ఉత్తమ ఉపాద్యాయ పురస్కారం పొందిన చంద్రకర్ రాజేంద్రప్రసాద్ ను ఘనంగా సన్మా నించి, సత్కరించారు. అనంతరం అంతర్జాతీయ సన్మాన యోగ్యత పురస్కా రంతోపాటు ఉత్తమ హిందీ ఉపాధ్యాయ అవార్డు అం దించారు.అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన చందేకర్ రాజేంద్రప్రసాద్ హిందీ శిక్షక్ పురస్కా ఉత్తమ్ చిత్రకర్ సింగర్ అవార్డులను ప్రధానం చేశారు.ఈ అంతర్జాతీయ హిందీ ఉత్తమ ఉపాధ్యా య ప్రస్తార అవార్డు పొంది న వారిలో



తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటి నియోజకవర్గ హెడ్ కోటర్ సిర్పూర్(టి) మండలం జక్కాపూర్ గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ! ఈ అంత ర్జాతీయ ఉత్తమ పురస్కార అవార్డు పొందడం చాలా గర్వకారణమని,ఈ అంత ర్జాతీయ హిందీ అవార్డు హిందీ భాషకు లభించిం దని అన్నారు. హిందీ భాషను కొనియాడుతూ రాష్ట్రంలోని హిందీ ఉపా ధ్యాయులను ఈ యొక్క అంతర్జాతీయ హిందీ అ వార్డు వరించినట్లు ఆయ న పేర్కొన్నారు. ఇలాంటి మరెన్నో అవార్డులను హిందీ ఉపాధ్యాయులు కైవాసం చేసుకోవాలని తెలిపారు. ఇది చాలా సంతోషమైన విషయమని ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు.

## అధికారులు వైద్య సిబ్బంది మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వసతి గృహాలలో దృష్టి సారించాలి

వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మా బిడ్డల ప్రాణాలకు బాధ్యత వహించాలని ఆదివాసి నాయకుడు కుర్సింగ అచ్యుతరావ్ డిమాండ్ చేశారు ప్రభుత్వంపై అధికారులపై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలలో మా



పిల్లలను చేర్పిస్తున్నామని వారి బాధ్యత అధికారుల దే అని ఆయన అన్నారు గత నెలలో దేవాపూర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థినీల కు అనారోగ్య సమస్యలు రాగా విద్యార్థినీల ను బస్సు తో కాసిపేట మెయిన్ రోడ్డు వరకు తీసుకువచ్చి అక్కడి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు నడుచుకుంటూ తీసుకురావడం జరిగిందని ఇది చాలా బాధాకరమైన విషయం అని అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులను ఆరోగ్య కేంద్రం వరకు కాలినడకన తీసుకురావడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తే ప్రైవేట్ వాహనాల ద్వారా అయినా అంబులెన్స్ ద్వారా అయినా స్థానిక ఆసుపత్రికి తరలించాలని కానీ కాలినడకన ఆసుపత్రికి తీసుకురావడం కరెక్ట్ కాదని కొంత దూరమే అయిన అనారోగ్యంతో బాధపడుతున్న వారు నడవలేరు ఇది దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు ప్రభుత్వ ఆశ్రమ వసతి గృహాల విద్యార్థుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని తనిఖీలు చేస్తూ ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు

# పెన్‌గంగ భవన్‌కు కలెక్టరేట్?

**కై లాస్‌నగర్:** నిజాం హయాంలో నిర్మించి సుమారు ఏడున్నర దశాబ్దాల పాటు జిల్లా పాలనకు వేదికై న కలెక్టరేట్ భవనం ఇక చరిత్రకు సాక్ష్యంగా నిలిచిపోనున్నట్లు తెలుస్తోంది. శిథిలావస్థకు చేరిన ఈ భవనంలోని ఏ సెక్షన్ బ్లాక్ బాల్కనీ గురువారం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులతో పాటు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. భవనాన్ని ఆర్అండ్‌బీ శాఖ సీఈ రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యాలయ ముందరి భాగం పటిష్టంగానే ఉన్నట్లుగా భావించినా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తరలించడమే ఉత్తమమని కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇంజినీరింగ్ అధికారుల బృందం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిన నేపథ్యంలో జిల్లా పాలనాధికారి కూడా తరలింపే ఉత్తమమని భావిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాలతో కలెక్టరేట్‌లోని ఆయా విభాగాల అధికారులు నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం కొన్నింటిని పరిశీలించి ఫైనల్ కూడా చేశారు. అయితే కలెక్టరేట్ తరలింపుపై మాత్రం రేపటి వరకు స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జిల్లా పాలనకు కేంద్రబిందువైన కలెక్టరేట్‌ను తాత్కాలికంగా పక్కనే ఉన్న ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పెన్‌గంగ భవన్‌కు మార్చాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అధునాతన వసతులతో కూడిన ఈ భవనం ఇటీవలే నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ చాంబర్లతో పాటు అన్ని సెక్షన్ల నిర్వహణకు అనుకూలంగా ఉండనున్నట్లుగా భావిస్తున్నారు. పైగా ప్రస్తుత కలెక్టరేట్‌కు ఆనుకునే ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సైతం అందుబాటులో ఉండనుంది. కలెక్టర్ నిర్ణయం మేరకు కార్యాలయ తరలింపు సోమవారం వరకు స్పష్టతవచ్చే అవకాశముంది.

**కలెక్టరేట్ మార్గాల మళ్లింపు..**

కలెక్టరేట్‌లో కూలిన శిథిలాల తొలగింపు పూర్తి కానందున ప్రజల భద్రత దృష్ట్యా ప్ర వేశ, బయటికి వెళ్లే మార్గాలను మార్చినట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అధికారిక కార్యక్రమాల కోసం సీపీవో, డీసీవో కార్యాలయం, కలెక్టర్ సమావేశ మందిరం, ఎస్‌బీఐ వైపు నుంచి ట్రెజరీ కార్యాలయానికి ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. వెనుక వైపు నుంచి ఉన్న ర్యాంపు ద్వారా డీపీఆర్వో కార్యాలయం, ఆధార్ కేంద్రానికి అనుమతించనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజలు పోర్టికో/మెయిన్ డోర్ ద్వారా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోకి ప్రవేశించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## బాల్యవివాహాలు చట్ట విరుద్ధం బాల్య వివాహా లు జరిపినట్లయితే

తల్లిదండ్రులకు జరిపిం చిన పూజారులకు,కుల పెద్దలకు హాజరైన బంధు వుల పై కేసుల నమోదు చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుంది

బాల్య వివాహలన్నీ విముక్తి పలకాలి,సూర్ సొసైటీ సమన్వయకర్త బండి సంతోష్ కుమార్

ఎక్కడైనా బాల్య వివా హలు జరిగినట్లయితే సమాచారం అందించాలి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డి నేటర్ బాల ప్రవీణ్, సూపర్వైజర్ ఝాన్సీ రాణి

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి న్యూస్:** కొముురం




భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ లో ఉన్న ఫాతిమా కాన్వెంట్లో సూర్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. ఈ బాల్య వ్యవహారాల అవగాహన కార్యక్రమంలో టూర్ సొసైటీ జిల్లా సమ న్వయకర్త బండి సంతోష్ కుమార్,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఫీల్డ్ సూపర్వైజర్స్ ప్రభు, దేవాది ఏపూరి సంతోష్ కుమార్,ఫాతిమా కాన్వెం ట్ చర్చి గురువు వికార్, జనరల్ ఫాదర్లు మిథున్ డిస్టర్ ఫ్లవరి,నాగో లతో కలిసి బాల్య వివాహాల విముక్తి అవగాహన కార్య క్రమంలో సూర్ సొసైటీ జిల్లా సమన్వయకర్త బండి సంతోష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్, సూపర్వైజర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ!బాల్యాన్ని చితి మెయడం నేరం యుక్త వయసులో బాల్యం చాలా విలువైందని దాన్ని చిదిమేయడం నేరమని అన్నారు.ఈ సమయంలో నే బాలలకు ఎన్నో కళలు ఆశయాలు ఉంటాయని అన్నారు.అవి నెరవేర్చు కోవడానికి వారు నిత్యము కృషిచేస్తూ ఉంటారని అలాంటి వయసులోబాల్య వివాహాలు చేయడం వాళ్ల అశలపై ప్రభావములు చూపుతుంది.అన్నారు. బాల్యవివాహాలు చేసినట్ల యితే బాలబాలికల తల్లి దండ్రులకు,బాల్య వివాహా లు జరిపిన పూజారులు కు, మత పెద్దలకు,హాజరై న బందువులపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా లో భాగంగా కఠినమైన శిక్షలు పడతాయని అన్నా రు.అనంతరం బాల్య వివా హాల నిషేధనికి ప్రతిఒకరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చే యించారు.ఈ కార్యక్రమం లో ఫాతిమా కాన్వెంట్స్ గురువు వికార్, జనరల్ ఫాదర్లు మిథున్, డిస్టర్ ఫ్లవరి,చైల్డ్ హెల్ప్లిన్ కోర్డినేటర్ బాల ప్రవీణ్, సూపెర్వైసోర్ జాన్సీరాని, సూర్ సొసైటీ జిల్లా సమ న్వయకర్త బండి సంతోష్, నాగో ,ఫెల్డ్ సూపెర్వైషర్స్ ప్రభు,దేవాజీ ఏపూరి సం తోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ఐదుగురు యువకుల అరెస్ట్

**తాండూర్ :** తాండూర్ ఐబీలో పది రోజుల క్రితం జరిగిన తోపులాటలో ఓ వ్యక్తిపై దాడి చేసిన యువకులను అదుపులోకి తీసుకున్నట్లు తాండూర్ ఎస్సై డీ కిరణ్ కుమార్ తెలిపారు. తాళ్లపల్లి సృజన్ గౌడ్ అనే యువకుడు ఈ నెల 5వ తేదీన రాత్రి తాండూర్ ఐబీ చౌరాస్తాలో కొందరు వ్యక్తులు తనపై దాడి చేసి గాయపరిచారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.

# శిథిలావస్థకు చేరిన ఇల్లు

ఎవరికీ హానికలగకుండా చూడాలని ప్రజల విన్నపం.



**నిర్మల్, సెప్టెంబర్ 14, ప్రజాజ్యోతి.** నిర్మల్ కేంద్రంలో గల కాల్వగడ్డ కాలనీలో హనుమాన్ మందిరం ముందర ఉన్న ఇల్లు శిథిలావస్థ స్థితికి చేరుకున్నది. 24 వ వార్డు బీజేపీ నాయకులు వొడిసెల. అర్జున్ 25 వ వార్డు కాలనీ మాజీ కౌన్సిలర్ ఎడిపెల్లి. నరేందర్ వారు ప్రజాజ్యోతి కి చెప్పున్నా కథనం ప్రకారం ఈ ఇల్లు డాక్టర్. మల్లేష్ అనే అతనిదనీ వారు గత కొన్ని సంవత్సరాల నుండి హైదరాబాద్ లో నివసిస్తున్నారని తెలిపారు.కాలనీ వాసులు ఈవిషయం వారి దృష్టికి తీసుకు వెళ్ళటం కూడ జరిగింది. ఇప్పుడు ఆ ఇంట్లో ఎవరు కూడా ఉండటం లేదు అని అన్నాడు. అలా ఉండేసరికి దానిని చూసే నాతుడు లేక గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ ఇల్లు పై కప్పు కూలి వినాయక మండపం కొరకు ఏర్పాటు చేసిన సపోర్ట్ రాడ్ పై వాలింది తెలిపాడు. మరికొద్ది రోజులలో దుర్గా మాత నవరాత్రులు రా బోతున్నాయి కనుక అక్కడే అమ్మవారిని కూర్చోబెట్టి పూజలు చేయాల్సి ఉంటుందని ఇలాంటి సమయంలో ఇలా ఇల్లు పై కప్పు కూల్చడం జరుగుతుందని సూచించాడు. నవరాత్రులలో అధిక సంఖ్యలో మహిళలు వచ్చి పూజ నిర్వహిస్తుండగా మళ్ళీ ఇల్లు కూలితే అక్కడ ఉన్న వారికి జరగ రానిది ఏదైనా జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారు అని అక్కడ ఉన్న కాలనీ వాసులు అనడం జరిగిందని కనుక ఆ ఇంటికి చుట్టుప్రక్కలవారి శ్రేయస్సు మేరకు నిర్మల్ పురపాలక సంఘం అధికారులు తొందరగా తగు చర్యలు చేపట్టి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు. బీజేపీ నాయకులు, కౌన్సిలర్ తో పాటు సిర్గ. రాఘవేంద్ర, ధనియాల. రవి, దేవేందర్, శంకర్, మారుతీ, రాజు, రవి, నరేష్, శరత్, కిషోర్, అక్షయ్, శ్రీ విశ్వేశ్వర ఆంజనేయ మండలి సభ్యులు ఉన్నారు.

# దక్షిణ భారత స్థాయి గణిత విజ్ఞాన మేళాకు భైంసా విద్యార్థిని ఎంపిక

కామారెడ్డిలో రాష్ట్రస్థాయి పోటీలు

ఉమ్మడి జిల్లా తరపున పాల్గొన్న పులేనగర్ శిశు మందిర్ విద్యార్థిని రమ్యశ్రీ

ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం

దక్షిణభారత స్థాయి పోటీలకు రాష్ట్రస్థాయి నుంచి ప్రాతినిధ్యం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 14 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా భైంసా మండలకేంద్రంలోని స్థానిక సుభద్ర వాటిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థిని రమ్యశ్రీ దక్షిణ భారత స్థాయి గణిత విజ్ఞాన మేళాకు ఎంపికయ్యింది. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరంలో రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన మేళా పోటీలు జరిగాయి. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున రమ్యశ్రీ అత్యంత ప్రతిభతో ప్రదర్శనలు నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్రం తరపున దక్షిణ భారత స్థాయి గణిత మేళా పోటీలకు ఎంపికయ్యింది. ఈ నెల 18 నుంచి హైదరాబాద్ లోని శారదదామంలో ప్రారంభమయ్యే దక్షిణభారత స్థాయి విజ్ఞాన మేళాలో రమ్యశ్రీ పాల్గొననుంది. దక్షిణభారత స్థాయి గణిత విజ్ఞాన మేళా పోటీలకు ఎంపికైన సుభద్ర వాటిక శ్రీ సరస్వతీ విద్యా మందిరం విద్యార్థిని రమ్యశ్రీను పాఠశాల ప్ర భంద కారిణి ప్రతినిధులు, అచార్యబృందం అభినందనలు తెలిపారు. దక్షిణభారత స్థాయి పోటీల్లోనూ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని అకాంక్షించారు.

## అధికారుల నిర్లక్ష్యం దుస్థితిలో ప్రధాన రహదారి

ఇచ్చోడ సోనాల మహారాష్ట్ర వాహనదారుల అవస్థలు

బజార్ హత్నూర్ మండల్

కొలారి వద్ద కొత్త బ్రిడ్జి నిర్మాణం

బ్రిడ్జి నిర్మాణం చేపట్టి అప్రోచ్ రోడ్డు నిర్మించని కాంట్రాక్టర్

ఎడ తెరిపి లేని వర్షాలతో బురద మయంగా అప్రోచ్ రోడ్డు

బురదలో వాహనాలు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

పత్తాలేని కాంట్రాక్టర్



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 14 సెప్టెంబర్** బజార్హత్నూర్ మండలంలోని కోలారి గ్రామం వద్ద బ్రిడ్జి పూర్తి అయి సంవత్సరం గడుస్తున్న అప్రోచ్ రోడ్డు వదిలేసిన కాంట్రాక్టర్. ఇచ్చోడ నుంచి సోనాల బోత్ మహారాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయింది బ్రిడ్జి పూర్తి చేసి అప్రోచ్ రోడ్డు వేయ లేని కారణంగా భారీ వర్షల వల్ల రోడ్డు బురదమయంగా మారింది వాహనాలు ఆటోలు ద్విచక్ర వాహనాలు ఆర్టిసి బస్సు వెళ్లలేని పరిస్థితి అబురదలో వాహనాలు కురుక్కుపోయాయి . ప్రజలు కూడా బురదలో నుంచి నడుచుకుంటూ పోలేని పరిస్థితి గా మారింది రోడ్డు దుస్థితిపై ఆర్ అండ్ బి అధికారులకు, ప్రజా పాలకులకు పలుమార్లు తెలిపిన వారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల పరిష్కార సమస్య లను పరిష్కారానికి. అధికారులు నాయకులు ప్రజా పాలకులు ఏం చేస్తున్నారు. ప్రజలపై ఇంత నిర్లక్ష్యమా అని అంటున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు.

## లంబాడీల ను ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు ఉద్య మం మరింత తీవ్రతరం

ఉస్మానియాలో ఆదివాసీ సం ఘాల రౌండ్ టేబుల్ సమావే శం

పాల్గొన్న మాజీ ఎంపీ రాజ్ గోం డ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షు లు సోయం బాపూరావు

ఛలో భద్రాచలం పోస్టర్ ఆవి ష్కరణ

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి)** లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభు త్వం పై మరింత ఒత్తిడి తెచ్చేం దుకు ఆదివాసి గిరిజనులు ఐక్యంగా పోరాడాల్సిన అవస రం ఉందని, అందుకని తెలం గాణ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తు న ఉద్యమం లేవనెత్తాలని, ప్ర భుత్వం కళ్లు తెరిపించే విధం గా ఉద్యమం ఉండాలని ఆది వాసి గిరిజనులు నిర్ణయించా రు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సి టీలో తొమ్మిది తెగల ఆదివాసీ సంఘాల రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూ రావు హాజరయ్యారు. ఈ స మావేశం అనంతరం చలో భ ద్రాచలం భహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంత రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో సోయం మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 28న ఛలో భద్రాచలం కార్యక్రమాన్ని తలపెట్టామని, త్వరలో తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివా సీ జేఏసీని ఏర్పాటు చేస్తున్నా మన్నారు. డిసెంబర్ 9 న హైద రాబాద్ లో భారీ భహిరంగ సభ నిర్వహించనున్నామన్నా రు. అ తర్వాత ఢిల్లీ లో సైతం భారీ భహిరంగ సభను నిర్వహి స్తున్నామన్నారు. ఛలో భద్రాచ లం కార్య క్రమానికి రాష్ట్ర వ్యా ప్తంగా ఉన్న తొమ్మిది తెగల ఆదివాసీలు హాజరై జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ స మావేశంలో రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు సో యం బాపూరావు తో పాటు ఆ దివాసి 9 తెగల సంఘాల నా యకులు, అడ్వకేట్ సంఘం, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు తదితరులు పాల్గొ న్నారు.

## నేడు ఖానాపూర్, కడం, పెంబి మండలాల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన



**ఖానాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఖానాపూర్ కడం, పెంబి, మండలాల్లో సోమవారం పలు కార్యక్రమలలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొన్నారు క్యాంపు కార్యాలయంనుంచి ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 10 గంటల 30కు ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ పట్టణ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తారు అనంతరం ఇళ్లకు భూమి పూజ చేస్తారని అలాగే మధ్యాహ్నం 12 గంటలకు పెంబి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో భవిత కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ తిరిగి మధ్యాహ్నం 1 గంటకు కడెం మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో భవిత కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 1గంట 30 నిమిషాలకు కడెం మండలం కొండుకూరు గ్రామంలో ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన సంగం రాజు కుటుంబాన్ని పరామర్శిస్తారని పి ఆర్ ఓ ప్రకటనలో వివరించారు

# మన అత్యాశనే ఆసరాగా సైబ ర్ నేరగాళ్ల మోసాలు

**వివిధ రకాల సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉం డాలి**

**సైబర్ మోసాలకు గురైతే వెంట నే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పి ర్యాదు చేయండి**

**ఈవారం 20 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి )** దేశంలో రోజురోజుకు సైబర్ నే రాలు పెరుగుతున్న నేపథ్యం లో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తం గా ప్రజలకు అప్రమత్తత, అవ గాహన తప్పనిసరి అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎ స్ పోలీసు ముఖ్య కార్యాల యం నుండి ఒక ప్రత్యేక ప్రకట న ద్వారా వివరాలను వెల్లడిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎ స్పీ మాట్లాడుతూ మన అత్యా శే సైబర్ నేరగాళ్ల కు అవకాశం అవుతుందని తెలిపారు. ఎ ప్పుడైనా, ఎక్కడైనా మనిషి అత్యాశను ఆసరాగా చేసుకొని మోసాలు జరుగుతాయిఅని, సైబర్ నేరగాళ్లు సైతం ఇలాగే ఒకటికి రెండు రెట్లు సంపాదిం చొచ్చని ఆశపెట్టి మీతో కొంత డబ్బుతో పెట్టుబడులు పెట్టి స్తారు. ఆ తర్వాత మీ నుంచి సర్వం దోచేస్తారని, రూపాయి కి వంద రూపాయలు వస్తున్నా యంటే అనుమనించాల్సిందే అని ప్రజలకు సూచనలు ఇ చ్చారు. మల్టీలెవెల్ మార్కెటిం గ్, చైన్ కంపెనీల ప్రచారాలను నమ్మి మోసపోకండి, ఇలా నకి లీ వ్యక్తులతో భ్రమ కల్పించి ఒ కరిద్దరికి బహుమతులు ఇచ్చి ఆశలు రేకెత్తిస్తారు. ఇంట్లోనే ఉంటూ సులభంగా డబ్బు సం పాదించొచ్చని మాయమాటలు చెప్తారు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఇలా పోలీస్ అ ధికారుల ఫోటోలు డీపీగా పె ట్టుకొని అపరిచిత వ్యక్తులు ఫో న్ చేసి మీకు సంబంధించిన వాళ్లు పట్టుబడ్డారని, లేదా వా ళ్ల పేరు మీద ఇల్లీగల్ డ్రగ్స్ కొరి యర్లు వచ్చాయని, వాళ్లు ఇం కేదో పెద్ద తప్పు పని చేశారని మిమ్మల్ని టెన్షన్ లో పెట్టి బెది రి డీ కొట్టి స్తారని,అలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉం డాలని అన్నారు. లాటరీ తగి లిందని వచ్చే వాట్సాప్ మెసే జ్, ఎస్ ఎంఎస్ ల పట్ల అప్రమ త్తంగా ఉండాలని. అపరిచిత వ్యక్తులు పంపించే లింకులను క్లిక్ చేసి, లేదా సోషల్ మీడి యాలో కనిపించే లింకులని క్లిక్ చేసి మోసపోవద్దని, తస్మాత్ జాగ్రత్త! అని హెచ్చరించారు. అనధికారిక లోన్ యాప్స్ నుం డి చిన్న క్లిక్ తో మీకు లోన్ వ స్తుందనుకుంటే అంతకంటే పె ద్ద అగాధంలో పడతారని, వా ళ్లు లోన్ ఇస్తున్నప్పుడు మీ ఫో న్ లో డేటాను తస్కరించి అం దులోని కాంటాక్ట్ లకు అభ్యం తరకమైన మెసేజులు పంపు తారని,అట్టి లోన్ యాప్స్ పట్ల తస్మాత్ జాగ్రత్త అని ఎస్పీ సూ చించారు.ఆదిలాబాద్ జిల్లా ప రిధిలో ఈ వారం రోజుల వ్యవ దిలో జరిగిన కొన్ని సైబర్ సం ఘటనలు. నేరేడిగోండ మండ ల కేంద్రంలోని ఒక వ్యక్తి లోన్ ఆప్ ద్వారా మోసపోయాడు, లోన్ వచ్చిందని ప్రాసెసింగ్ ఫీస్ పేరుతో విడుదలవారీగా బాధి తుని వద్ద నుండి 1,17,700/- తస్కరించడం జరిగిందని తెలి పారు.ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలో టెలిగ్రామ్ ద్వారా త క్కువ సమయంలో ఎక్కువ డ బ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేశయాలని బాధితుని 40 వేల రూపాయలను తిరస్క రించడం జరిగింది. ఇంస్టాగ్రామ్ నందు పిల్లల బొమ్మలు కొనుగో లుకై విడతలవారీగా బాధితుని వద్దనుండి 12 వేల రూపాయలను తీసుకొని మోసం చేయడం జరిగింది. ఆదిలాబాద్ వన్ టౌన్ పరిధిలో బాధితునికి తమ కుమారుడు కేసు నందు ఉన్నాడంటూ బాధితుని వద్ద నుండి 30 వేల రూపాయలను ఫేక్ పోలీస్ అధికారి పేరుతో త స్కరించడం జరిగిందని అన్నా రు. టెలిగ్రామ్ ద్వారా తెలియ ని లింకులను ఉపయోగించ డంతో బాధితులు తమ వివ రాలను, డబ్బులను సైబర్ నేరగాలచే మోసపోవడం జరు గుతుందని, జాగ్రత్తలు వహిం చాలని సూచించారు. ఈవారం జిల్లా వ్యాప్తంగా 20 సైబర్ నే రాలకు సంబంధించిన ఫిర్యా దులు అందాయని, ప్రజలు అ ప్రమత్తతో వ్యవహరిస్తూ సైబర్ నేరానికి గురైన వెంటనే లేదా జాతీయ సైబర్ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేసి త్వరితగతిన సహాయం పొం దాలని సూచించారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం అందించిన గజానంద్ నాయక్

**నార్నూర్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ రాజ్ పంగే పాండు కుమారుడు బబన్ అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల కోసం లి?5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అతని ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అయన వెంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, లెక్చరర్ బాలాజీ కాంబ్లె, మాజీ ఉప సర్పంచ్ చౌహన్ మహేందర్ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, బిజెపి మండల అధ్యక్షుడు బిక్షపతి రాథోడ్ సయ్యద్



ఖాసిం ధర్మ రక్షిత్ బీసీ సంఘం నాయకుడు గుంజ చిన్నయ, శివాజీ,పవార్ మోహన్, దస్తగిరి రాజ్ పంగే గణేష్, సుభాష్, శ్రీరంగ్, దిగంబర్ మజీద్ వజిత్ తరుణ్ శీను దయానంద్ జాడే సుదాస్ భాను దాస్ బర్కుంబే రాజు, సునీల్ అనిల్ తదితరులున్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ లోని ఉద్యో గుల సమస్యలు పరిష్కరించాలి

**రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూ పాల్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి)** వైద్య ఆరోగ్య శాఖలోని ఉద్యో గుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆదిలాబా ద్ జిల్లాలో తెలంగాణ యూ నైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లా యిస్ యూనియన్ జిల్లా 3వ మహాసభలు నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూ పాల్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టం లో వైద్య ఆరోగ్య శాఖ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సంగ్ ఉద్యోగులు ఎక్కువ గా పని చేస్తున్నారని,కనీస వేతనాలు చెల్లించకుండా ఉద్యోగుల తో వెట్టి చాకిరీ చేపి స్తున్నారని ఆరోపించారు. చాలి చాలని వేతనాలతో బ్రతుకు వెళ్ళదీ స్తున్న పరిస్థితి తెలంగాణ లో ఉన్నదని వాపోయారు.ఆన్ లైన్, ఆఫ్ లైన్ సర్వీస్ లతో ఉద్యోగుల పైన పని భారం పె రిగి ఉద్యోగులు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నా రు. ఆధార్ బేసుడ్ అటెండెన్స్ ను కూడా రాద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. 2వ ఏఎన్ ఎం, అర్బన్ ఏఎన్ఎం, అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగుల సమ స్యలు పరిష్కారం చేయాలనీ, 104 ఉద్యోగుల జీతాలు, కం టిన్యూషన్ ఇవ్వాలని, ఔట్ సోర్సంగ్ ఏఎన్ ఎం ల పెండిం గ్ వేతనాలు చెల్లించాలని, ఆరోగ్య శ్రీ ఉద్యోగుల జిఓ ను వెంటనే రిలీజ్ చేయాలనీ, రిమ్స్ ఉద్యోగుల్లో వేతనాల్లో కాంట్రాక్టర్ల కోతలు విధించ కుం డా నేరుగా వేతనాలు ఇవ్వాల ని, మొత్తం వైద్య ఆరోగ్య శాఖ లో సమస్యలే అనేకంగా ఉన్నా యని, తక్షణమే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టి సారించి సమస్యలు తొందరగా పరి ష్కారం చేయాలనీ విజ్ఞప్తి చే శారు. లేని పక్షంలో వైద్య, ఆరో గ్య శాఖ లోని ఉద్యోగులు భవి ష్యత్తులో పెద్ద ఎత్తునా ఆందో ళన చెప్పడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ యూనైటెడ్ మెడిక ల్ హెల్త్ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, జిల్లా కార్యదర్శి అన్నమేళ్ల కిర ణ్, జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమ ల్ల స్వామి, యూనియన్ నా యకులు పుష్పల, ఆనంద బా య్, విద్య, నాగనాథ్, సురేంద ర్, శ్రీనివాస్, తులసి, 2 వ ఏఎన్ ఎం లు, అర్బన్ ఏఎన్ ఎం లు, ఔట్ సోర్సంగ్ ఏఎన్ ఎం లు, 104 ఉద్యోగులు, అ ర్బన్ హెల్త్ ఉద్యోగులు, రిమ్స్ ఉద్యిగులు, ఆరోగ్య శ్రీ ఉద్యో గులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడి మృతి



**మందమర్రి , సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** మందమర్రి విద్యుత్ షాక్ కు గురై వలస కూలీ మృతి చెందిన విషాద ఘటన పట్టణంలోని ఆదివారం చోటుచేసుకుంది. ఆధునపు ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు మేరకు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి వలస వచ్చి కూలి పనులు చేసుకుంటూ యాపల్ ప్రాంతంలో సుకులాల్ యాదవ్ (31) సోదరులు నివాసం ఉంటున్నట్లు తెలిపారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా పట్టణంలో మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అని అన్నారు. ఆదివారం ఉదయం కూలర్ ఆన్ చేసే సమయంలో సుకులాల్ యాదవ్ విద్యుత్ షాక్ కు గురైనట్లు ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

# యూరియా దొంగలకు కేసీఆర్ సైనికుల గురించి మాట్లాడే హక్కు లేదు

యూరియా కొరతకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణం

పాలన మీద చిత్త శుద్ధి లేకనే రైతుల బతుకులు ఆగం చేస్తు న్న కాంగ్రెస్

సోమ్ముమాదే సోకుమాదే

కొబ్బరికాయలు కొట్టాం అభి వృద్ధి పనులు చేపడుతాం

ఎమ్మెల్యే వాటా వచ్చిన దాం ట్లోనే అభివృద్ధి పనులు

రానున్న రోజుల్లో మరిన్ని అభి వృద్ధి పనులకు శంకుస్థాపన

రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ దే

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వాటా తోనే సిరికొండలో అభివృద్ధి ప నులు

కాంగ్రెస్ పార్టీ కలలు కనండి కానీ కలలు నిజం కావు

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే ది బీఆర్ఎస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలే

కాంగ్రెస్ పార్టీ లాగా 420 హా మీలిచ్చి మర్చిపోలేదు

కాంగ్రెస్ నాయకులకు దమ్ముం టే మేనిఫెస్టో పెట్టిన హామీలన్నీ అమలు చేయండి

సిరికొండ లో బిఆర్ ఎస్ నా యకుల సవాల్

యూరియా కొరత పై ఆగ్రహం



**సిరికొండ, సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ నాయకులకు దమ్ముం టే మేనిఫెస్టోలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని సిరికొండ బీఆర్ఎస్ పార్టీ నా యకులు సవాల్ విసిరారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పెంటన్న,ఎక్బాల్, రోహిదాస్, విజయ్ కుమార్, చందు, లతీఫ్, మల్లేష్, లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధి కారంలోకి వచ్చిన తర్వాత ప్ర జలను నమ్మించి గొంతు కోస్తు న్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చ లేదని విమర్శించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సిరి కొండలో ముమ్మరంగా పర్యటి స్తున్నారని, ఒక రోజు తప్పి ఒ క్కరోజు పర్యటిస్తూ ప్రజలతో మమేకంగా ఉంటూ ప్రజల స మస్యలు తెలుసుకుంటూ పరి ష్కరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు చూడలేక ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ పై విమర్శ లు చేస్తున్నారని అన్నారు. ఎ మ్మెల్యే కోటాలో వచ్చిన నిధులే సిరికొండ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,భూమి పూజ చేయడం జరిగిందని ఈ విష యం కూడా కాంగ్రెస్ పార్టీ నా యకులకు తెల్వదా అని విమ ర్శించారు. రానున్న రోజుల్లో సిరికొండ గ్రామానికి మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లు చేపట్ట నున్నారని తెలిపా రు. నిధులు మావే అభివృద్ధి పనులు కూడా మావే కాబట్టి అభివృద్ధి పనులకు శంకుస్థా పన చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్ర భుత్వంలో ఉండి కూడా కాంగ్రె స్ పార్టీ నాయకులు అభివృద్ధి పనులు దూరం పెడుతూ, ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ సిరికొండ గ్రామానికి అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. రైతులు ప్రతీ రోజు క్యూ లో చె ప్పులు పెడుతూ యూరియా తీసుకుంటున్నారని, తొలి ము ఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖ ర్ రావు హయాంలో ఎలాంటి రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా సరఫరా చేసిన ఘ నత బీఆర్ఎస్ పార్టీదే నని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచు కోవాలని సూచించారు. రైతు లకు 24 గంటలు కరెంటు ఇ చ్చిన ఘనత తొలి ముఖ్యమం త్రి చంద్రశేఖర రావు దని, కాంగ్రె స్ నాయకులు మరిచిపోయా రా అని విమర్శించారు. కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఎలా పోతుం దో మీకు కూడా తెలవదా.. రాత్రి సమయంలో కరెంటు పో తే రాని పరిస్థితి... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాపురించిందని అన్నారు. రైతులకు వ్యవసా యానికి కరెంటు ఇవ్వలేక పో తున్న కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్ని కల్లో బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కల లు కనండి కానీ అవి నిజం కా వని గుర్తుంచుకోవాల్సిన అవ సరం ఉందని అన్నారు. రాను న్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలే నని, మీరు ఎన్ని అబద్ధాలు ఆడినా ఇచ్చి న హామీ నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేక ప్రజల ఇబ్బందుల గురవుతున్న విష యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకు లు గుర్తుంచుకోవాలని బీఆర్ ఎస్ పార్టీ నాయకులు విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రోహిదాస్ విజయ్ కుమార్,తంబారావు, భీంరావ్ పటేల్, లక్ష్మణ్ రావు, మల్లారెడ్డి, నర్సయ్య, ప్రకాష్, లక్ష్మణ్, సునీల్, కృష్ణయ్య, గణేష్, అజ్గర్, గంగన్న,రాజు, స్వామి, నరేష్, సతీష్, గజానం ద్, ఇంథల్,అక్తర్,అచ్చుత్ రా వ్, అక్బర్ అలి,రాజు,రాజేష్, మహమ్మద్,ఆశ్రాఫ్ అలీ, స్వా మి, అబ్బుసెన్, నర్సింలు, సు లేమాన్, ఈశ, సంతోష్, ఇస్తా రి. ప్రభాకర్ పటేల్, ప్రకాష్ ప టేల్, బోథ్, ఖానాపూర్ నియో జకవర్గ పార్టీ నాయకులు, వివి ధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమా నులు తదితరులు పాల్గొన్నా రు.

# ముఖ్యమంత్రి స్పందించి న్యాయం చేయాలి

మెడిసిన్ సీటు కోల్పోతున్న విద్యార్థినీ

తమ బిడ్డకు న్యాయం చేయాలని వేడుకుంటున్న బాలిక తల్లిదండ్రులు



**కాసిపేట సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సోమ గూడెం కు చెందిన విద్యార్థిని గుడిసెల లాస్య మెడిసిన్ అర్హత పరీక్ష నీట్ లో 720 మార్కులకు గాను 408 మార్కులు సాధించింది ఎస్సీ విభాగంలో మెడిసిన్ సీటు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఇంటర్మీడియట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదవడం వల్ల ఈనెల 11 న ప్రారంభమైన నీట్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిలింగ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోగా నాన్ లోకల్ చూపించడంతో విద్యార్థిని ఆమె తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు ఈనెల 16 నుంచి నీట్ స్టేట్ కౌన్సిలింగ్ ప్రారంభం కానుండడంతో నాన్ లోకల్ సమస్య లేకుండా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని బాలిక తల్లిదండ్రులు వేడుకుంటున్నారు తాత ముత్తాతల కాలం నుండి తెలంగాణ రాష్ట్రంలోనే జీవిస్తూ ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఓటు హక్కు వినియోగించు కుంటున్నామని ప్రభుత్వ పథకాలు అందుకుంటున్నామని పదవ తరగతి వరకు తెలంగాణ రాష్ట్రంలోనే చదువుకొని ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు విజయవాడ కళాశాలలో చదువుకోవడం జరిగిందని దానికి నాన్ లోకల్ గా పరిగణిస్తే తమ బిడ్డ భవిష్యత్తు ఏమి కావాలని ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వం స్పందించి విద్యార్థిని లాస్య భవిష్యత్తు ప్రశ్నార్థకంగా కాకుండా చూడాలని వేడుకుంటున్నారు

# వసతి గృహ బాలికల ప్రాణాల బాధ్యత అధికారుల దే

తెలంగాణ మోడల్ స్కూల్ వసతి గృహంలో ఖాళీగా ఏఎన్ఎం పోస్టు

అనారోగ్య సమస్యలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తే అందుబాటులో లేని వైద్యులు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం పై నిర్లక్ష్యం



**కాసిపేట సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** ప్రస్తుతం సీజనల్ వ్యాధుల విజృంభన కాలంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల వసతి గృహాలలో అధికారులు స్థానిక వైద్య సిబ్బంది దృష్టి చారించాల్సిన అవసరం ఎంతో ఉన్నప్పటికీ మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ వసతి గృహం లో ఏఎన్ఎం నీ కేటాయించకపోవడం తో విద్యార్థులు అనారోగ్య సమస్యలతో సతమవుతమవుతున్నారు కాసిపేట తెలంగాణ మోడల్ స్కూల్ వసతి గృహం విద్యార్థినిలు ఆదివారం అనారోగ్య సమస్యలతో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వెళ్లగా అక్కడ వైద్య చేసి పంపించారు ప్రభుత్వ వసతి గృహం విద్యార్థినీల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వసతి గృహంలో అర్ధరాత్రి ఒక బాలికకు కడుపునొప్పి వచ్చి రాత్రంతా కడుపునొప్పితో బాధపడుతూ ఉందని సమాచారం వసతి గృహంలో ఏఎన్ఎం లేకపోవడంతో అర్ధరాత్రి అనారోగ్య సమస్యలు వస్తే విద్యార్థినిల పరిస్థితి ఏమిటి సీజనల్ వ్యాధుల కాలంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత ఎవరిది?

# మందమర్రి బస్టాండ్ వద్ద పేదలకు అన్నదానం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆదర్శం

**మందమర్రి, సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):** మందమర్రి బస్టాండ్ పెట్రోల్ బంక్ దగ్గర సిరిపురం చిన్నయ్య, సంవత్సరాంతం కార్యక్రమం సందర్భంగా మిగిలిన ఆహారం వృథా కాకుండా ఉండాలని ఆ కుటుంబ సభ్యులు భావించారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి అందజేశారు. సమాచారం అందిన వెంటనే స్పందించిన సొసైటీ సభ్యులు ఆహారాన్ని సేకరించి, మందమర్రి బస్టాండ్ పరిసరాల్లో నివసించే పేద కుటుంబాలకు పంపిణీ చేశారు. ఆహారం అందుకున్నవారు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీముద్దీన్, మంచిర్యాల జిల్లా సభ్యుడు నదిపాట రాజ్‌కుమార్ మాట్లాడుతూ, "అన్నం పరబ్రహ్మ స్వరూపం. దాన్ని ఎప్పుడూ వృథా చేయకూడదు. ఎక్కడైనా ఆహారం మిగిలితే మాకు సమాచారం ఇవ్వండి. మేమే వచ్చి సేకరించి పేదలకు పంచుతాం" అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, చందు తదితరులు పాల్గొన్నారు. సమాచారం కోసం సంప్రదించవలసిన నంబర్లు:

# మొన్న పత్తి విత్తనాలు, నేడు యూరియా కొరత

రైతుల ఆదాయానికి గండి వే స్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

యూరియా కోసం బిఆర్ ఎస్ పార్టీ పోరుబాట

ఇచ్చోడలో బిఆర్ఎస్ నిరసన

**ఇచ్చోడ, సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి)** యూరియా కొరత పై బిఆర్ ఎస్ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు యూ రియా సకాలంలో అందించాల ని, సరిపడా యూరియా అం దు బాటులో ఉంచాలని డి మాండ్ చేస్తూ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇచ్చోడ లో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ పార్టీ మండల కన్వీనర్ క్రిష్ణారెడ్డి మా ట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత తీవ్రంగా ఉందని, రైతులు ఇ బ్బంది పడుతున్నా ఈ కాంగ్రె స్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్లుగా ఉందని విమర్శించారు. కేసీఆర్ చెప్పిన ట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజు లు తెచ్చిందని, రైతు రాజ్యం కాదు, కాంగ్రెస్ పార్టీ దగా రా జ్యం అని ఆరోపించారు. రేవం త్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చే సాడో వారి వద్ద సమాధానం ఉందా అని ప్రశ్నించారు.ఒక్క సంచి యూరియా కోసం చెప్పు లు, పట్టా పుస్తకాలు లైన్లో పెట్టి గంటలు తరబడి నిలబడి రైతు లు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఒక్క యూరియా బస్తా కుడా దొరకని పరిస్థితి ఉందని ఆయన అన్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా రైతులు యూరి యా కావాలని మొత్తు కుంటు న్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి దున్నపోతు మీ ద వాన పడ్డట్టుగా ఉందని అన్నారు. రైతులు యూరియా కోసం ఇబ్బంది పడుతున్నా కనీసం ఈ ప్రభుత్వం లో చల నం లేదని ఆయన ఆరోపించా రు. ప్రతి రోజూ పిఏసిఎస్ కేం ద్రాల వద్ద యూరియా కోసం రాత్రింబవళ్ళు తిండి నిద్రా హా రాలు మాని రైతులు పడిగాపు లు కాసిన పరిస్థితి ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్తాయ ని కేసీఆర్ ఎప్పుడో అన్నారని అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ అన్న మాటనే నిజమైం ది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు అని ఆయ న అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని రైతులు బాధపడుతున్నారని ఆయన అన్నారు .కేసీఆర్ రాకున్నా మొదలు ఏ పరిస్థితు లు ఉన్నాయో కాంగ్రెస్ పార్టీ వ చ్చాక మళ్ళీ అవే పరిస్థితులు వచ్చాయి అని ఆయన తెలిపా రు. పత్తి, మొక్క జొన్న కాయ దశకు పంట వచ్చిందని, ఈ రెండు మూడు రోజుల్లో యూరి యా అందకపోతే దిగుబడి రాదని,



రైతు తీవ్రంగా నష్టపో యే పరిస్థితి ఉందని ఆయన స్పష్టం చేశారు. మాది రైతు ప్ర భుత్వం అని మోసం మాటలు చెప్పారని, కాని ఇది రైతు రా జ్యం కాదు దగా రాజ్యాంగ మారిందని అన్నారు. రూ 2 లక్షల రుణమాఫీ పూర్తి గా చే యకుండా రైతులను మోసం చేసారని అన్నారు. 15,000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబంధు ఎగొట్టారని,వడ్లకు 500 బోనస్ అని దాని ఊసే లేదని, వ్యవసాయానికి 24 గం టల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడు తున్నారని ఆయన తెలిపారు. ఒక్క యూరియా బస్తా ఇచ్చు దు చాతకాదు కానీ లక్ష యాభై వేల కోట్లతో మూసి రివర్స్ ఫ్రం ట్ చేస్తా అంటాడు, రైతులకు ఒక్క యూరియా బస్తా ఇయ్య చేత కాదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీ కడుత అంటా డు రేవంత్ రెడ్డి, హామీల అమ లు గురించి అడిగితే కేసీఆర్ అప్పులు చేసిండు అని మాట్లా డుతున్నారని ఆయన అన్నా రు. మహిళలకు 2500 ఏమ య్యాయి, తులం బంగారం ఎ క్కడ పోయింది, ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది,ఇప్పటి కైనా కమిషన్ లు తీసుకును దు ఢిల్లీకి మూటలు పంపుదు లాంటి పనులు, బుడ్డర ఖాన్ మాటలు మాట్లాడటము అపి పాలనా మీద దృష్టి పెట్టి రైతు లకు సకాలంలో యూరియా స రఫరా చేసి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ సర్పం చుల సంఘం అధ్యక్షుడు ముం డే పాండరంగ్, ఎంపీటీసీ స భ్యుడు ఘుద్దే సుభాష్, మాజీ ఎంపీటీసీ నర్వాడే రమేష్, గణేష్, ఎస్ కె మైముద్, భీం రావ్, మహేష్, ప్రవీణ్, గోపు వినోద్, లక్ష్మి, పెంటన్న పార్టీ నాయకులు కార్యకర్తలు అభి మానులు తదితరులు పాల్గొ న్నారు.

# ఎన్టీఆర్ నగర్ లోని కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమీషనర్

అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారికి

తప్పకుండా కఠిన చర్యలు తప్పవు

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 14, సెప్టెంబర్ ( ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. సీపీ కాలనీ ప్రజలతో మాట్లాడి ఆ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే ఏ సమయం లో అయిన స్థానిక పోలీస్ అధికారులకు, డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించినప్పుడు మంచిర్యాల పట్టణ పోలీస్ లు వెంటనే ప్రతిస్పందిస్తారని తెలిపారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్ట వ్యతిరేకంగా చేసే చర్యల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై నిఘా లో భాగంగా ఎన్టీఆర్ నగర్ లోని అనుమానస్పద ప్రాంతాలను, ఇండ్లను, ఇంటి పరిసరాలను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ధ్రువపత్రాలు లేని వాహనాలను సిజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఆ ప్రాంతం ను పూర్తిగా ఆధీనంలోకి తీసుకొని ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించడం కోసం, ఎలాంటి ధృవ పత్రాలు లేని వాహనాలను గుర్తించడానికి, అన్ క్లెయిమడ్ వాహనాలు, ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు, తదితర వాటిని చట్ట విరుద్ధంగా అక్రమంగా నిల్వ ఉంచడం, అమ్మడం చేయడం, రవాణా చేసే వారిని గుర్తించడ మన్నారు. అదేవిధంగా ఈ కార్డన్ అండ్ సెర్చ్ మరొక ముఖ్య ఉద్దేశం చట్ట ప్రకారం జీవనం సాగించే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, వారికీ సహాయ సహకారం అందిస్తామని, వారికీ అండగా ఉంటా మ న్నారు. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదని, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని సిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

ఈనెల 11 నుండి 17 వ తేదీ వరకు జరగనున్న వారోత్సవాలు

**కాసిపేట సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77 వ వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరగనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం సోమాగూడెం కామ్రేడ్ ఎం కొమురయ్య భవన్ లో జెండా ఆవిష్కరణ అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు జూపాక కొమురయ్య దాగం మల్లేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ మండల కేంద్రాలలో తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వార్షికోత్సవాలను నిర్వహిస్తూ సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను సెమినార్లు సదస్సులు సమావేశాలు నిర్వహించి నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు ముగింపు సభను హైదరాబాదులోని రవి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుందని ముగింపు సభకు పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు అందరు పాల్గొనాలి అని అన్నారు ఈ



సాయుధ పోరాటంలో సుమారు 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలు పోగొట్టుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవనీ అధికారంగా నిర్వహించాలని పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో చేర్పించి నేటి సమాజానికి తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు జాడి పోచం,చూపాక కొమురయ్య, దాగం రాజలింగు, ఎస్ నాగేశ్వరరావు, దుర్గం పోశం దుర్గం సధాకర్, అటుకేటి సందీప్ కుమార్, గోదారి లింగమూరి, కొలూరి నారాయణ రాజయ్య తదితరులు పాల్గొన్నారు